క్లుప్తంగా

కల్చరల్ క్రీడా పోటీల బ్రోచర్లు ఆవిష్కరణ



తాడికొండ: చలపతి ఇంజినీరింగ్ కళాశాలలో యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ స్థాయి టెక్నో కల్చరల్ క్రీడా పోటీలు (ఉద్ఘోష్- 2కే 24) పేరిట నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ కె.కిరణ్ కుమార్ తెలిపారు. ఆదివారం ప్రిన్సిపల్‌తో పాటు కళాశాల చైర్మన్ వైవీ ఆంజనేయులు, కార్యదర్శి వై.సుజిత్ కుమార్, డైరెక్టర్ డి.వినయ్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె.నాగ శ్రీనివాసరావు బ్రోచర్ ఆవిష్కరించారు. ఫిబ్రవరి 23, 24 తేదీల్లో నిర్వహించనున్న క్రీడా పోటీల్లో నైపుణ్యాలను ప్రదర్శించేందుకు అవకాశం దొరుకుతుందన్నారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు నగదు బహుమతితో పాటు మెరిట్ సర్టిఫికెట్ కూడా అందజేస్తామన్నారు. ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ వి.సాయి శ్రీనివాస్, స్టూడెంట్ కో-ఆర్డినేటర్ కె.జయంత్, వివిధ శాఖాధిపతులు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులను ఆప్కాస్‌లో చేర్చాలి

తాడేపల్లిరూరల్ : ఎంటీఎంసీ పరిధిలోని విలీన గ్రామాల్లో పనిచేసే మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులను ఆప్కాస్‌లో చేర్చాలని, ప్రభుత్వం ప్రకటించిన విధంగా జీవో విడుదల చేసి వేతనం ఇవ్వాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు. ఆదివారం ఎంటీఎంసీ పరిధిలోని వడ్డేశ్వరంలో ఉన్న ప్రజా సంఘాల కార్యాలయంలో చొక్కా మరియదాసు అధ్యక్షతన జరిగిన పారిశుద్ధ్య కార్మికుల విస్తృతస్థాయి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు తమ న్యాయమైన కోర్కెలను పరిష్కరించాలని సమ్మె చేశారని, వారికి రూ.21 వేలు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చేందుకు జీవో ఇస్తామని, ప్రకటించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షుడు జొన్నా శివశంకరరావు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు ఎస్ఎస్ చెంగయ్య, సీఐటీయూ తాడేపల్లి పట్టణ కార్యదర్శి దుర్గారావు, నాయకులు వెంకటేశ్వరరావు, ఏపీ కౌలు రైతు సంఘం తాడేపల్లి మండల కార్యదర్శి పల్లె కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రేపు గ్రూప్-2 మెంటల్ ఎబిలిటీపై ఉచిత శిక్షణ

తెనాలిఅర్బన్: యూటీఎఫ్, జేవీవీ, ఎన్జీవో అసోసియేషన్ తెనాలి వారి సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం గ్రూప్-2 ప్రిలిమ్స్‌లోని మెంటల్ ఎబిలిటీ సబ్జెక్టుపై ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తపేటలోని ఎన్జీవో కళ్యాణ మండపంలో మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి 7గంటల వరకు అమిరిశెట్టి శ్రీధర్ శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. ప్రిలిమ్స్ పరీక్ష రాయనున్న విద్యార్థులు దీనిని ఉపయోగించుకోవాలని కోరారు.

సందడిగా సంక్రాంతి సంబరాలు



మంగళగిరి వైఎస్సార్ సీపీ సమన్వయకర్త గంజి చిరంజీవి ఇంటి వద్ద..



ముగ్గుల పోటీల్లో పాల్గొన్న మహిళలు

భోగి వెలుగులు..

తాడేపల్లిరూరల్ : భోగి పండుగను ఆదివారం వాడవాడలా అంగరంగ వైభవంగా నిర్వహించారు. మంగళగిరి నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి గంజి చిరంజీవి తన నివాసం వద్ద కుటుంబ సభ్యులు, మిత్రులతో కలసి భోగి మంట వేసి, నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. సీతానగరంలోని శ్రీమద్వీరాంజనేయ స్వామి ఆలయం వద్ద భోగి మంటలు వేశారు. దుగ్గిరాల మండల పరిధిలోని కంఠంరాజు కొండూరు గ్రామంలోని మహంకాళి అమ్మవారి ఆలయంలో ఆలయ కార్యనిర్వహణాధికారి చిన వెంకటరెడ్డి ఆధ్వర్యంలో భోగిమంటలు నిర్వహించారు.

సంక్రాంతి ముగ్గుల పోటీలు

ఫిరంగిపురం: మండల కేంద్రం తూర్పు బజారులోని నాలుగో వార్డులో శ్రీకృష్ణదేవరాయ కాపు యువజన సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు ఆదివారం నిర్వహించారు. పోలేరమ్మ గుడివద్ద విశేష పూజలు నిర్వహించి, భోగి మంటలు వేశారు. 16మంది మహిళలు ముగ్గుల పోటీల్లో పాల్గొన్నారు. న్యాయనిర్ణేతగా ఎం.వాసుదేవరావు వ్యవహరించారు. నాలుగోవార్డు మెంబర్ వి.బ్రహ్మయ్య మాట్లాడుతూ.. పిల్లలకు ఆటలు, నృత్య పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.



సీతానగరం వీరాంజనేయ స్వామి ఆలయం ఎదుట భోగి

కనుల పండువగా గోదా రంగనాథస్వామి కల్యాణోత్సవం



స్వామివార్ల గ్రామోత్సవం



గోదాదేవి కల్యాణోత్సవంలో అర్చకులు



కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు

తాడేపల్లిరూరల్ : మంగళగిరి, తాడేపల్లి నగర పాలక సంస్థ, దుగ్గిరాల మండల పరిధిలో భోగి పండుగ సందర్భంగా పలు వైష్ణవ దేవాలయాల్లో ఆదివారం గోదాదేవి కల్యాణ మహోత్సవం వైభవంగా ఆదివారం నిర్వహించారు. తాడేపల్లి సీతానగరం కృష్ణాతీరంలో విజయ కీలాద్రి పర్వతంపై జీయర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గోదా రంగనాథుల కల్యాణ మహోత్సవాన్ని వేద విద్యార్థులు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. కృష్ణా, గుంటూరు జిల్లాల నుంచి భక్తులు పాల్గొని కల్యాణ మహోత్సవాన్ని తిలకించారు. జీయర్ ట్రస్ట్ మేనేజర్ పురాణం వెంకటాచార్యులు, ఇతర అర్చకులు వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. తాడేపల్లిలోని పలు రామాలయాల్లో గోదాదేవి కల్యాణ మహోత్సవాన్ని నిర్వహించి, భక్తులకు ప్రసాదాలు అందజేశారు. మంగళగిరి రామాలయంలో గోదాదేవి కల్యాణ మహోత్సవం నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామోత్సవం జరిగింది. దుగ్గిరాల మండల పరిధిలోని దుగ్గిరాల, కంఠంరాజు కొండూరు, పెద్దపాలెం, చిన్నపాలెం తదితర గ్రామాల్లో గోదాదేవి కల్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు.

వైభవంగా గోదా రంగనాథస్వామి కల్యాణం

ఫిరంగిపురం: మండల కేంద్రంలోని గీతా మందిరం వద్ద ఆదివారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గోదా రంగనాథ స్వామి కల్యాణం నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన మండపంలో వేదపండితులు రాజేంద్రశర్మ ఆధ్వర్యంలో విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనం, మంగళ సూత్రధారణ కార్యక్రమాలు నిర్వహించారు. కల్యాణ పూజల్లో 11 మంది దంపతులు పాల్గొన్నారు. ఆలయ చైర్మన్ డి.నరేంద్ర కుమార్, కార్యదర్శి కె.వెంకటేశ్వర్లు, కోశాధికారి గుగ్గిళం మధుసూదనరావు పర్యవేక్షించారు.



కల్యాణం నిర్వహిస్తున్న వేదపండితులు

కనులపండువగా పుట్టలమ్మతల్లి సంబరాలు

గుంటూరు రూరల్: నల్లపాడు చల్లావారిపాలెం గ్రామ ప్రజల ఇలవేల్పు దేవత పుట్టలమ్మతల్లి ఘంటాలమ్మతల్లి ఆలయ సంక్రాంతి సంబరాలు కనుల పండుగగా జరుగుతున్నాయి. రెండవ రోజు కార్యక్రమంలో భాగంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, కుంకుమార్చనలు, హోమాలను నిర్వహించారు. సాయంత్రం కార్యక్రమంలో భాగంగా ఆలయంలో వైఎస్సార్ సీపీ ప్రత్తిపాడు నియోజకవర్గ సమన్వయకర్త బలసాని కిరణ్‌కుమార్ ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి ఉత్సవ ఊరేగింపు రథానికి కొబ్బరికాయలు కొట్టి పూజించారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు సాదర స్వాగతం పలికి శాలువాలు కప్పి, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. సమన్వయకర్త మాట్లాడుతూ అమ్మవారి కృప కటాక్షాలు ప్రజలకు ఎల్లపుడూ ఉండాలని ప్రజలంతా సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు. నియోజకవర్గ ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అమ్మవారి ఊరేగింపు ఆసాంతం కనుల పండువగా సాగింది. ఆలయ కమిటీ చైర్మన్ ఇంటూరి అంజిరెడ్డి మాట్లాడుతూ సోమవారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సాయంత్రం శ్రీ లక్ష్మీనరసింహ మహిళా కోలాట బృందం కోలాటం, 8 గంటలకు అమ్మవారి వద్ద ప్రత్యేక పూజలందుకున్న 9 కిలోల లడ్డూ వేలం జరుగుతుందని తెలిపారు. లడ్డూను వేలంలో పాడుకున్న భక్తులకు 9 గ్రాముల బంగారు అమ్మవారి లాకెట్‌ను ఇంటూరి వీరారెడ్డి, రాజశేఖర్‌రెడ్డిలు అందజేయనున్నారన్నారు. 100 అడుగుల ఎలక్ట్రిక్ ప్రభ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

ఆశ్రమంలో దుస్తుల పంపిణీ



తెనాలిటౌన్: లయన్స్ క్లబ్ వ్యవస్థాపకులు లయన్ మెల్విన్ జోన్స్ జన్మదినం సందర్భంగా పట్టణ గాంధీనగర్‌లోని సాయిసేవాసమితి ఆశ్రమంలో వృద్ధులకు, పేదలకు ఆదివారం దుస్తులు పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ ఆఫ్ బంజారా పెరల్స్ (హైదరాబాద్), వెంకటేశ్వర యోగసేవా కేంద్రం ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో లయన్ జయామోహన్ బుర్రా, లయన్ శారదాచలపతి, ఎస్వీ యోగ కన్వీనర్ ఎం.రమణయ్య పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

గుంటూరు మెడికల్: అహల్య ట్రస్ట్ ఆధ్వర్యంలో గుంటూరు నగరంలో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామని అహల్య ట్రస్టు సెక్రటరీ డాక్టర్ శనక్కాయల రాజకుమారి చెప్పారు. ఆదివారం స్థానిక నల్లచెరువులో ఉచిత వైద్య శిబిరం జరిగింది. వైద్య శిబిరంలో అల్ట్రాసౌండ్ స్కానింగ్, స్పెరమ్ కౌంట్, రక్త పరీక్షలు, క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు ఉచితంగా చేసి సుమారు 600 మందికి మందులు సైతం అందజేశారు. డిసెంబరు 25 నుంచి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని, సోమవారంతో వైద్య శిబిరాలు ముగుస్తాయన్నారు. గుంటూరు నగరంలోని ప్రతి వార్డులో ఇంటింటికి తిరిగి ఉచిత వైద్యశిబిరాల కరపత్రాలు అందజేసి ప్రజలు వైద్య శిబిరాలను వినియోగించుకోవాలని కోరారు. ట్రస్టు ఆధ్వర్యంలో 20 రోజులుగా జరుగుతున్న వైద్య శిబిరాల్లో సుమారుగా ఐదు వేల మందికి వైద్య సేవలు అందించామన్నారు. ట్రస్టు వ్యవస్థాపకులు డాక్టర్ శనక్కాయల ఉమాశంకర్ మాట్లాడుతూ పేదలకు సేవలందించాలనే లక్ష్యంతో 2013లో ట్రస్టు ప్రారంభించామన్నారు. ప్రతి ఏడాది ట్రస్టు ఆధ్వర్యంలో వైద్య శిబిరాలతోపాటు అన్నదానం, విద్యార్థులకు పుస్తకాల పంపిణీ, స్కాలర్‌షిప్పుల పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు.

నేడు స్పందన తాత్కాలికంగా రద్దు

నెహ్రూనగర్: సంక్రాంతి పండుగ పురస్కరించుకుని సోమవారం సెలవు దినం కావడంతో నగరపాలక సంస్థలో జరగాల్సిన స్పందన కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు నగర కమిషనర్ కీర్తి చేకూరి ఆదివారం ఓ ప్రకటనలో తెలియజేశారు. నగర ప్రజలు ఈ విషయాన్ని గమనించి నగరపాలక సంస్థకు సహకరించాలని కోరారు.

అయోధ్యరాముని అక్షింతల పంపిణీ

పొన్నూరు: అయోధ్యరాముని అక్షంతలు, స్పర్శ పంపిణీ కార్యక్రమం శ్రీరామ మందిరం ధర్మకర్తలు చైర్మన్ పసులేటి శివ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. పొన్నూరు, నిడుబ్రోలులో అక్షంతల కలశంతో ప్రధాన వీధుల్లో శోభాయాత్ర శ్రీరామ నామస్మరణతో జరిగింది. భక్తులు కలశాన్ని తమ తలపై ధరించి స్వామివారి ఆశీస్సులు పొందారు. అయోధ్యలో శ్రీరాముని విగ్రహ ప్రతిష్ట దినం భారతీయులందరికీ పండుగ రోజు అని, ప్రతిష్ట ఆహ్వానం, రాములవారి అక్షంత ప్రసాదాన్ని పట్టణంలో ప్రతి కుటుంబానికి చేరుస్తున్నామని శివ తెలిపారు. ఆవుల సంఘం చలపతిరావు, బండారు శ్రీను, బావిరెడ్డి బ్రహ్మం, బావిరెడ్డి సుబ్బారావు, గద్దే రత్తయ్య, దాసరి రమేష్, తాడిశెట్టి గోపీరాజు, మహిళలు పాల్గొన్నారు.



• జబర్దస్త్‌గా సంక్రాంతి సంబరాలు

నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో గుంటూరు ఎన్టీఆర్ స్టేడియంలో జరుగుతున్న సంక్రాంతి సంబరాల్లో ఆదివారం రాత్రి జబర్దస్త్ బృంద సభ్యులు సందడి చేశారు. సాయంత్రం 6 గంటల నుంచి చిన్నారులు కూచిపూడి, భరత నాట్యాలు, జుంబా డ్యాన్స్‌తో ప్రజలను అలరించారు. అనంతరం జబర్దస్త్ ఇమ్మానియేల్ చేసిన ఆనందో బ్రహ్మ కామెడీషో, వెంకీ మంకీ టాకింగ్ డాల్, ఆనంద్ చే మిమిక్రీ, హాస్యవల్లరి, శాంతి స్వరూప్ ఆట పాట కామెడీ టానిక్ వంటి కార్యక్రమాలు నగరవాసులను ఆకట్టుకున్నాయి. - నెహ్రూనగర్

దివ్యాంగులకు నిత్యావసరాల పంపిణీ



నగరంపాలెం: ప్రతి ఒక్కరూ వృద్ధులను, దివ్యాంగులను ఆదరించాలని శ్రీ హనుమాన్ ఆదర్శ సేవా సమితి అధ్యక్షుడు మామడి మురళీకృష్ణ అన్నారు. ఆదివారం కొత్తపేటలోని సమితి కార్యాలయంలో వంద మంది వయో వృద్ధులు, దివ్యాంగులకు ఉచితంగా బియ్యం, పది రకాల నిత్యావసర వస్తువుల కిట్లు, దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మామిడి మురళీకృష్ణ మాట్లాడుతూ సమాజంలో అనేక మంది వృద్ధులు ఎటువంటి ఆదరణ లేక జీవిస్తున్నారని, అటువంటి వారికి తమ వంతుగా సహాయ సహకారాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో పూర్వ అధ్యక్షుడు నేరెళ్ల కొండలరావు, ఇస్కాన్ దేవాలయం ప్రతినిధి వీరగోవింద ప్రభూజీ, సభ్యులు మాదాల ప్రకాష్, పలకలూరి శివరావు, పోలేపల్లి వెంకటసుబ్రమణ్యం, ఎస్వీ రమణ, టి.మురళీసాయి, అరుణకుమారి, పోలేపల్లి హరి తదితరులు పాల్గొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

REAL ESTATE

■ గుంటూరు జిల్లాలో గోరంట్ల, లాం, JKC రోడ్డు, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజా, మంగళగిరి, తాడికొండ X రోడ్డు, రాజధానిలోని ప్లాట్లు పొలములు అ॥కొ॥. 9948779955

■ సంక్రాంతి శుభాకాంక్షలు: గుంటూరు జిల్లాలో శ్రీ భ్రమరాంబపురం కాలనీ & జనచైతన్య ప్లాట్స్ & UDA అప్రూవ్డ్ ప్లాట్స్ అ/కొ. నం: 9848986831. మీ మన్నెం లక్ష్మీ గౌడ్

■ వేగంగా అభివృద్ధి చెందుతున్న గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గోర్లవారి పాలెంలో తక్షణమే గృహ నిర్మాణానికి అనువైన లేక వ్యూతో సుందరమైన CRDA అప్రూవల్ ప్లాట్స్ కలవు. 80% బ్యాంక్ లోన్ సదుపాయం కలదు. ఫోన్ : 9193819999

FLAT FOR SALE

■ గుంటూరు విద్యానగర్, 1వలైను, ఆంజనేయస్వామిగుడికి దగ్గరలో శ్రీవిష్ణా అపార్ట్‌మెంట్‌లో 2400చ.అ.ల 3BHK ఫుల్ ఫర్నిష్డ్ ఫ్లాట్స్ (తలుపులు, కిటికీలు మొత్తం టేకువుడ్ పాలీస్, 4ACలు, 3గీజర్స్, చిమ్నీ, ఆక్వాగార్డ్, ఫ్యాన్స్, ప్రొఫైల్ లైట్స్ మొదలగు సదుపాయాలతో (5ఫ్లోర్లు, ఫ్లోర్‌కి ఒక్క ఫ్లాట్ మాత్రమే) అమ్మకమునకు కలవు. NO GST సంప్ర॥ 9848446754, 9848333996

■ సొంత ఇంటి కల నిజం కావటానికి, అందరికీ నచ్చిన ప్రైమ్‌లొకేషన్ అమరావతిరోడ్డు, అగ్రికల్చర్ యూనివర్శిటీ దగ్గర, లగ్జరీ విల్లా ప్రాజెక్ట్ త్వరలో ప్రారంభం. గుడి, బడి, దడి మా ప్రత్యేకం. 9390037805

■ గుంటూరు సిటి, పండరీపురం, 5వ లైను, తులసి మేఫెయిర్ అపార్ట్‌మెంట్‌లో 1120 & 1230 Sft, 2 BHK East & West ఫేసింగ్, ఫుల్లీ ఫినిష్డ్ ప్రీమియం ఫ్లాట్స్ బుకింగ్స్ కలదు. 8328419438, 9393937179

HOUSE FOR SALE

■ అమరావతి రోడ్డులో నెహ్రూనగర్ నందు గవర్నమెంట్ ధర 36లక్షలు కలిగిన సింగిల్ బెడ్‌రూమ్ హౌస్ కేవలం 23లక్షలకే అమ్మబడును. 9440328889, 9440328889

■ గుంటూరు సిటి శ్యామలానగర్‌లో 100% గేటెడ్ కమ్యూనిటీ నార్మ్స్ ప్రకారం & 100% పూర్తి సౌకర్యాలతో ఈస్ట్ & వెస్ట్ ఫేస్ ప్రీమియం డూప్లెక్ విల్లాస్ అమ్మకానికి కలవు. 9848587654, 9393937179

PLOT FOR SALE

■ బాపట్లలో 50ఎకరాల గేటెడ్ కమ్యూనిటీలో అలోహా బీచ్ రిసార్ట్స్ & ఓపెన్ ప్లాట్స్. చ.గ.11900/-లకే రిసార్ట్ 59లక్షలకే. ఒకేసారి పెట్టుబడి నెల నెలా 20-50వేల వరకు అద్దె. ఫ్రీ లాంచ్ ఆఫర్ ఫిబ్రవరి 28వరకు. 7382443588

■ పేరేచర్ల-నరసరావుపేట రోడ్డు వేమూలూరిపాడులో CRDA-RERA అప్రూవల్‌తో పూర్తిగా డెవలప్ చేసిన లే అవుట్‌లో 172/200చ॥గ॥ ఓపెన్ ప్లాట్స్ అమ్మకం. ప్రసాద్: 9848175835

■ గుంటూరు మున్సిపాలిటీ పరిధిలోని 180 గజముల నివాస గృహములకు మధ్య స్థలము తూర్పు దిక్కు మరియు తాగునీరు, కరెంట్ సౌకర్యముతో అతి తక్కువ ధరకు అమ్మబడును. 9493180043

■ సెంటు"లక్షా అరవై వేలు" మాత్రమే. 316చ.గ నార్త్ & ఈస్ట్ కార్నర్ ప్లాట్. 60అ.లరోడ్డు EMI సౌకర్యం కలదు. 3సం॥లలో మీ పెట్టుబడి రెట్టింపు. రఫి. చిలకలూరిపేట. 9573625599

SERVICES

ASTROLOGY

■ ICAS వైజాగ్ ❖ జ్యోతిష్యం ❖ వాస్తు సర్టిఫైడ్ డిప్లొమా కోర్సులు ❖ ఆన్‌లైన్‌లో నేర్పబడును. అడ్మిషన్లు జరుగుచున్నవి. Cont : J. శ్రీనివాస్. 99686 66659, www.icasindia.org

WANTED

■ M/F టెలికాలర్స్, సూపర్‌వైజర్స్, సిస్టమ్ ఆపరేటింగ్, మార్కెటింగ్, డెలివరీ ఎగ్జిక్యూటివ్స్, రిసెప్షనిస్ట్, లేడి HR రిక్రూటర్స్, సెక్యూరిటీ గార్డ్స్, హౌస్‌కీపింగ్. ✆ 6305756663, 9398707374

■ ప్రముఖ ఫ్యాన్స్ తయారీ సంస్థలో పని చేయుటకు మార్కెటింగ్ ఏజెంట్స్ కావలెను. వయస్సు, క్వాలిఫికేషన్ పట్టింపు లేదు ✆ 6305370729, 8977194989

■ సేల్స్‌మెన్స్, హెల్పర్స్ కావలెను. మమత మెడికల్స్, గవర్నమెంట్ హాస్పిటల్ వద్ద గుంటూరు. సంప్ర॥ 0863-2224688, 9885182923

■ Wanted B-pharmacy or D-pharmacy candidates to Work in a pharmacy in Guntur city PCI Certificate Registration mandatory. Conatact: 63009 75241

■ ఉచితంగా కంప్యూటర్, స్పోకెన్ ఇంగ్లీష్ ఎలక్ట్రీషన్ & బ్రాడ్‌బ్యాండ్ టెక్నీషియన్ కోర్సును నేర్పించి ఉద్యోగం చూపించబడును. ఉచిత వసతి+భోజనం. వ.18-35సం॥, గుంటూరు. ✆ 9133444985/ 89

■ గుంటూరు నగరంలోని రిలయన్స్ ఇన్సూరెన్స్ కంపెనీకి చెందిన మహిళా బ్రాంచ్‌లో వివాహిత మహిళలకు ఉద్యోగ అవకాశం. Q:Any Degree, Age: 30-40y, S:12k+ Inc 7500 PM. 9348366867, 8639088896

■ గుంటూరు సిటీలో అనుభవం గల సెక్యూరిటీ గార్డులు & హౌస్ కీపింగ్ వారు (M/F) కావలెను Age: 50 సం.లోపు. ఆసక్తి గల వారు సంప్ర ✆ 8008 545 666, 751 9999 555

ఈ పేజీలో ప్రకటనల కొరకు సంప్రదించండి
గుంటూరు
7075167541
7075167663

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సంక్రాంతి శుభాకాంక్షలు

ప్రజలకు ఎమ్మెల్యే సుచరిత సంక్రాంతి శుభాకాంక్షలు



తాడికొండ: తాడికొండ నియోజకవర్గ ప్రజలకు ప్రత్తిపాడు ఎమ్మెల్యే, తాడికొండ నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మేకతోటి సుచరిత సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. భోగి భోగభాగ్యాలు, సంక్రాంతి సిరులు, కనుమ కాంతులు ప్రతి ఇంటా వెలగాలని ఆకాంక్షించారు.

మైదాన ప్రాంత గిరిజనులకు రాజకీయ ప్రాధాన్యం కల్పించాలి


మాట్లాడుతున్న వంశీకృష్ణ

తాడేపల్లిరూరల్ : అందరూ గిరిజనులే కానీ కొందరికే ఎస్టీ రిజర్వేషన్ అని ఆదివాసీ మేధావుల వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు అనుముల వంశీకృష్ణ అన్నారు. ఆదివారం తాడేపల్లి ప్రెస్ క్లబ్‌లో ఆదివాసి మేధావుల రాష్ట్ర కమిటీతో కలసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. అరకు పార్లమెంట్ సీటును మైదాన ప్రాంత గిరిజనులకు ఇవ్వాలని, 7 ఎస్టీ శాసన సభ నియోజకవర్గాల్లో 3 సీట్లు కూడా వారికే ఇవ్వాలని డిమాండ్ చేశారు. 71 ఏళ్లుగా మైదాన ప్రాంత గిరిజనులకు రాజకీయంగా తీవ్ర అన్యాయం జరుగుతోందని, నేటికీ రిజర్వేషన్ ఫలాలు దక్కడం లేదన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం, ఏలూరు జిల్లాలోని పోలవరంలో మొత్తం 3 జిల్లాల్లోనే రాజకీయ రిజర్వేషన్లు అమలవుతున్నాయన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 34 తెగలున్నాయని, విభజనానంతరం ఆంధ్రప్రదేశ్‌లో 24 తెగలు మాత్రమే ఉన్నాయని, వాటిలో షెడ్యూల్డ్ ప్రాంతంలో 19, మైదాన ప్రాంతంలో 5 తెగలు నివసిస్తున్నారని, షెడ్యూల్డ్ ప్రాంతంలోని 19 తెగలలో ఇప్పటివరకు ఏడు తెగలు మాత్రమే ఎస్టీ రిజర్వేషన్ ఉపయోగించుకుని చట్టసభలకు వెళ్లారని వివరించారు. 635 మండలాల్లో నివసిస్తున్న మైదాన ప్రాంత గిరిజనులకు అసలు రాజకీయ ప్రాధాన్యతే లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పులుగు మల్లికార్జున రావు, రాష్ట్ర కార్యదర్శులు బండి వెంకటేశ్వర్లు, మేదర శివప్రసాద్, మైదాన ప్రాంత గిరిజన ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు దాసు శ్రీనివాసరావు, గిరిజన ఐక్యసాధన సమితి అధ్యక్షుడు మూడ్ కేశవ నాయక్, పులిబంద శ్రీదేవి పాల్గొన్నారు.

యాదవుల మనోభావాలు దెబ్బతీస్తున్నారు


సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాసరావు

తాడేపల్లిరూరల్ : మంగళగిరిలో కృష్ణుడి గుడి నిర్మాణం ఆపాలంటూ ఫెన్సింగ్ వేయడం యాదవుల, కృష్ణ భక్తుల మనోభావాలు దెబ్బతీయటమేనని రాష్ట్ర యాదవ సంఘం అధ్యక్షుడు కుర్ర శ్రీనివాసరావు యాదవ్ అన్నారు. ఆదివారం మంగళగిరి ఐపీఎస్ ప్రెస్ క్లబ్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. కుర్ర శ్రీనివాసరావు మాట్లాడుతూ యాదవ నేతలు కట్టుకుంటున్న కమ్యూనిటీ హాల్, కృష్ణుడి గుడి నిర్మాణాన్ని కోర్టు స్టేలతో అడ్డుకోవడం అన్యాయమన్నారు. ఈ సమస్యను పరిష్కరించకపోతే ఆంధ్రప్రదేశ్ యాదవ సంఘం అధ్యక్షుడిగా రాష్ట్ర వ్యాప్తంగా యాదవులందరితో కలసి ఉద్యమాన్ని చేస్తామని హెచ్చరించారు.

సోషల్ ఫారం అధ్యక్షులు యర్రాకుల తులసీరామ్ యాదవ్ మాట్లాడుతూ మునగపాటి వెంకటేశ్వరరావు అనే వ్యక్తి కోర్టు నుంచి స్టే తీసుకు వచ్చి కృష్ణుడి గుడి చుట్టూ ఫెన్సింగ్ వాల్ వేయించారన్నారు. ఈ సమావేశంలో యాదవ రాజుల ఐక్యవేదిక నాయకులు తోట శివరాం ప్రసాద్, దొడ్డక కృష్ణ, తాడిబోయిన సుబ్బారావు, తాడిబోయిన సురేష్, నాగయ్య, బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ యువజన అధ్యక్షుడు ఆల శివాజీ పాల్గొన్నారు.

ముగిసిన ఉచిత నేత్ర వైద్య శిబిరం



తాడేపల్లిరూరల్ : మంగళగిరి పట్టణ పరిధిలోని రామనాథం చినకోటయ్య శివపార్వతమ్మ వృద్ధుల సేవా ఆశ్రమంలో ఆదివారం నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమ అధ్యక్షుడు రామనాథం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ శిబిరానికి విశేష ఆదరణ లభించిందని, సుమారు 100 మంది వరకు కంటి పరీక్షలు చేయించుకున్నారని తెలిపారు. వైద్యుల సూచనల మేరకు 50 మందికి ఉచితంగా కళ్లజోళ్లు అందజేశామని తెలిపారు. ముఖ్య అతిథిగా రాధాకృష్ణ యోగి విచ్చేశారు. పిరమిడ్ మాస్టర్ సాంబశివరావు, గుంటూరు అభయ ఆంజనేయ దేవాలయం వ్యవస్థాపకుడు బాలకృష్ణ, డాక్టర్ రామనాథం నాగ భార్గవి పాల్గొన్నారు.